# కొత్త క్యాలండర్

—కవిత్వం



—డా. రావి రంగారావు

# KOTHA CALENDAR

(FREE VERSE POEMS)

Dr. RAVI RANGARAO

(Retd. Principal, A. J. College of Education, Machilipatnam)

101 Sankha chakra nivas,

Annapurna Nagar, 5th line East, Gorantla,

**GUNTUR -522034**

**Mail id** **raavirangarao@gmail.com**

**Blog** **ravirangarao.blogspot.in**

**Whatsapp 9493686165**

**Mobile 9247581825**

Published by

Ravi Rangarao Saahithya Peetham, Guntur

All rights are reserved with the poet

FIRST PRINT : July 2019

Price Rs. 100/

For copies:

Narra Prabhavathi, Convenor,

**Ravi Rangarao Saahithya Peetham,**

101 Sankha Chakra Nivas,

Annapurna Nagar, 5th line east, Gorantla,

**Guntur – 522034**

# కొత్త కాలెండరు

కొత్త సంవత్సరం వస్తుందంటే

కొత్త కాలెండర్ వస్తుంది,

వెలుగు నీడల మధ్య పడి నలుగుతూ పరుగెత్తుతున్న

మనిషికి కాస్త విశ్రాంతి ఇస్తుంది...

కొత్త కాలెండర్ వచ్చిందని

రోజూ వచ్చే ఉదయం మారదు,

వెలుగు విచ్చుకునే పుష్పం ఆగదు...

కొత్త సంవత్సరం వచ్చిందని

రోజూ సాయంత్రం సూర్యుడికి చీకటి మసి పూయక మానదు,

వెలుతురు బంగారం దోచుకోవటం ఆపదు...

క్యాలండరు మారుతున్నదని

క్యాలండరు గడుల గుండెలలో దాగి

భయపెడుతున్న తిథి వార నక్షత్ర గ్రహాలు మారవు...

కొత్త సంవత్సరం కొందరికి పని కొచ్చేది

నరాల నూపేసే నదుల మీద పడి మత్తుగా జుర్రుకోటానికి...

నోరు లేని జంతువుల మీద పడి కమ్మగా నమిలేయటానికి...

బరువు బాధ్యతలు మోస్తున్న రహదారుల మీద పడి

అర్ధరాత్రి తిరుగుతూ వాటి పరువు తీయటానికి...

# తిరుగు ప్రయాణం

తిరుగు ప్రయాణం మొదలు పెట్టాలి...

ఎదురొచ్చే అందరినీ పలకరించాలి...

ఉరుకులతో పరుగులతో  పోటీ పడి పయనం చేశాం...

పక్క వాణ్ణి నెట్టుకుంటూ

వీలయితే పడదోస్తూ కుదిరితే తొక్కేస్తూ...

ఈ దూకుడు ప్రయాణం ఇక చాలు,

వెనక్కి తిరిగి చూసుకుంటే మేలు...

చీకటి పడ్డా అలాగే ముందుకే దూసుకుపోతా నంటావా,

చీకటిలో కలిసిపోతావు జాగ్రత్త!

ప్రయాణంలో సాయం సమయం

గమనించినవాడే జ్ఞాని,

భూగోళం ఎంత ఆక్రమించినా

చీకటి కమ్మేలోగా స్వస్థలం చేరటానికి

తిరుగు ప్రయాణం మొదలు పెట్టినవాడే సుజ్ఞాని...

నీవనుకుంటున్నా వేమో!

తిరుగుప్రయాణం మొదలుపెట్టటం అంత సులభం కాదు-

దానికి నీ మనసు సిద్ధపడాలి...

అలంకారా లన్నీ ఆభరణా లన్నీ

రంగు లన్నీ హంగు లన్నీ బరువు లన్నీ వదిలేయాలి...

# అంతా నిశ్శబ్దంగా జరిగిపోతుంది

నిశ్శబ్దంగా
ఒక వెన్నెల బాంబు పెడతాడు చంద్రుడు,
అంతే... నిశ్శబ్దంగా
చీకటి కొండ పగిలిపోతుంది...

నిశ్శబ్దంగా
పరిమళాల పదునున్న ఒక పువ్వు కత్తిని విసురుతుంది మొక్క,
గాలిని బెదిరిస్తున్న కంపు గుండె-
అంతే... నిశ్శబ్దంగా తెగిపోయి ముక్కలుముక్క లవుతుంది...

నిశ్శబ్దంగా
నవ్వును ఒక గడ్డ పలుగులా దించే పసి బిడ్డ,
కటిక రాళ్ళ నేల హృదయం కూడా
అంతే నిశ్శబ్దంగా విచ్చుకొని పచ్చపచ్చగా పండుతుంది...

నువ్వేవో ఆయుధాలతో చెట్టును నరికా వనుకో,
తరవా తొచ్చే చిగు రేంటో తెలుసా,
తిరుగుబాటుల్లో కెల్లా పెద్ద తిరుగుబాటు,
నక్సలైటును మించిన మహా లైటు...

శబ్దం అవసరమే కాని ఎవరికోసం ఎప్పుడనేది చాలా ముఖ్యం...
చాలా సార్లు శబ్దం కన్నా నిశ్శబ్దమే చాలా అవసరం...

# ద్వారం

రెండు ప్రపంచాల్ని కలిపే నది

ద్వారం,

పక్కపక్కనే ఉన్న రెండు ప్రపంచాల మధ్య కట్టే గోడ

ద్వారం...

ఒకటి బయటి ప్రపంచం

ఒకటి లోపలి ప్రపంచం

ఈ రెండు ప్రపంచాల్ని కలిపే ద్వివేణీ సంగమం  ద్వారం

ఒకటి దేహం

ఒకటి దేశం

ఈ రెండు ప్రపంచాల్ని కలిపే మనస్సు ద్వారం

ఒకటి వెలుతురు

ఒకటి చీకటి

ఈ రెండు ప్రపంచాల్ని కలిపే సంధ్య ద్వారం

ఒకటి మెలకువ

ఒకటి నిద్ర

ఈ రెండు ప్రపంచాల్ని కలిపే ధ్యానం ద్వారం

యజమానిముందు

రెండు తలుపుల చేతుల్ని కట్టుకొని నిలబడే సేవిక ద్వారం

దొంగమీద పంజా విసిరి

పైకి దూకటానికి సిద్ధంగా వున్న ద్వారం, అదే సింహ ద్వారం...

# మంచం

కంచం లాగే

మంచం కూడా చాలా ముఖ్యం...

అదే పనిగా మంచాన్ని

కౌగిలించుకోనేవాడు భోగి కాదు- రోగి,

శ్రమించి వచ్చి అలా పడుకోనేవాడు యోగి,

నాలుగు కాళ్ళను నాలుగు దిక్కులమీద పెట్టి

నాలుగు చేతులతో గట్టిగా పట్టుకొని

మన భారం మోసే మంచం మహా త్యాగి...

మంచం మమతల  తల్లి,

మధుర ప్రేమ పంచే చెల్లి,

కమ్మదనం చల్లే  మల్లి...

కనిపించిన ప్రతి మంచం మీద

పడుకోవా లనుకోవద్దు,

లంచాలకు మారు రూపాలు కొన్ని మంచాలు

వంచనకు అదృశ్య వేషాలు కొన్ని మంచాలు...

వెలుతురులోనే ప్రయాణించు,

ఎక్కడ ప్రయాణించినా సరే, ఎంత దూరం వెళ్ళగలిగినా సరే

వెలుతురు పోయేలోగా నీ మంచం చేరుకో!

హాయిగా నిద్ర కుపక్రమించేముందే

మనసూ చేతులూ మురికి పడితే కడిగేసుకో!

# పాడని పాటకు చప్పట్లు

నా చేతుల కేమైంది ఈ వేళ
ముళ్ళ బుగ్గల మీద సుతారంగా మీటుతూ
కొత్త సంగీత పాఠం మొదలుపెడుతున్నాను...

కొండల్ని కూడా అవలీలగా మోసే
నా భుజాలు ఈ రోజు
కుందేలు పిల్లల్ని మోస్తూ సంబరపడిపోతున్నాయి...

ఎప్పటి కప్పుడు నా గూడును శుభ్రం చేసుకోవటం
పక్షుల్ని ప్రేమతో గూటిలోకి పిలిచి ఆతిథ్యం ఇవ్వటంతో
సరిపోతోంది నా బతుకంతా...

నేను మింగిన కోట్ల నక్షత్రాలలో
ఏ నక్షత్రం సూర్యు డవుతుందో ముందు తెలియకనే కదా
ఈ రాత్రంతా ఆకాశంలో పడి పొర్లుతున్నాను...

నేను పెంచుతున్న అడవుల్లో
బతుకుతున్న పులులు బాగా ఆకలై
నన్నే తినటానికి వస్తున్నాయని తెలిసినా సిద్ధంగానే ఉన్నాను...

# కొండా, లోయా

ఈ కొండకు

కొండంత గుండె ఉంది కాని

పువ్వంత బుద్ధి లేదు,

లోయతో ఎప్పుడూ గొడవ పెట్టుకుంటూనే...

మనసు బాగోలేనప్పుడు

లోయ మీద గట్టిగా అరుస్తుంది కొండ,

కొండ పరిస్థితి మరీ అధ్వాన్నం-

దిగుళ్ళన్నీ బాహాటంగా పరుచుకొని

ఎదలో కుమిలిపోతూ ఉంటుంది లోయ..

కొండ- గాలి చెలికాడుతో కలిసి

ఒక్కసారి లోయమీద గట్టిగా అరిస్తే

తిరిగి పదిసార్లు ప్రతిధ్వనిస్తుంది లోయ,

నోరు మూసేయమని కొండ హుకుం జారీ చేస్తే

మళ్ళీ పదిసార్లు నోరు మూయమని అంటుంది లోయ...

అదుపాజ్ఞలతో ఉండటం లేదని

లోయ గురించి నేలకు కొండ ఫిర్యాదు,

మౌనమే ప్రాణంగా బతుకుతున్న నన్ను

అసహనంతో చంపుతోందని చెప్పుకొస్తోంది లోయ...

# అందరిలోనూ విత్తనా లుంటాయి

ఎవరన్నారు-

కొందరిలోనే విత్తనా లుంటాయని!

ఎవరన్నారు-

కొందరిలో మంచి విత్తనా లుంటాయని!

కొందరిలో చెడ్డ విత్తనా లుంటాయని!

అందరిలోనూ అన్ని విత్తనా లుంటాయి

కాకుంటే అందరికీ అంతుబట్టకుంటాయి...

నీకు నచ్చిన విత్తనాలు మొలిస్తే

వాడు ఇంద్రుడు చంద్రుడు అంటావు

నీ కిబ్బందికరం విత్తనాలు మొలిస్తే

వాడు యముడు రాక్షసుడు అంటావు...

కొంద రుంటారు-

వాళ్ళు అదో రకమైన విత్తనాలు మొలకెత్తినవాళ్లు,

మీ మనస్సులలో మీ విత్తనాలు మొలవకుండా

మీకు తెలియకుండా కాజేస్తారు,

వాళ్ళకు నచ్చని విత్తనాలు

ఎక్కడా మొలకెత్త నీయరు,

నచ్చిన విత్తనాలకైతే

తెచ్చి పేస్తారు ఎరువూ నీరు...

# చెత్త బుర్ర లనుకోవద్దు

వాళ్ళు పిల్లల్లాంటి వారు

అంత మాత్రాన తక్కువగా చూడటానికి వీల్లేదు...

చేతి కందిన దేదైనా అందుకొని ఊదుకుంటున్నవాళ్ళే

ఎక్కువగా పదాలు పదార్థాలు పోగేస్తున్న వాళ్ళే

అంత మాత్రాన కాంతి పుంజాలు సృష్టించలేరని కరాఖండిగా చెప్పలేము...

నా కల్పనావకాశం వారికి సభాతలం

తల లన్నిటినీ కలపటం నా కిష్టం...

వాళ్ళు నా ముందర కూర్చొని

తుప్పు తొడుక్కున్న పదార్థాలతోనో దుమ్ము మింగిన రాళ్లతోనో

నిప్పు రాజేసే ప్రయత్నం...

లోకం కోసం కష్టపడి చిన్ని చిన్ని చుక్కలు తయారుచేస్తారు

దాన్ని ఆకాశంలో తగిలించి తెగ సంబరపడతారు...

మీరు తల లున్నవాళ్ళే , కాదనను,

చెత్త బుర్రల్ని ఎందుకు వెంటేసుకొని తిరుగుతారని మాత్రం అనకండి...

సూర్యుళ్ళను సృష్టించే కిరీటధారులారా,

మీకు తెలియదా-

# నడుస్తున్న కాళ్ళు

సృష్టించే బ్రహ్మ దేవుడికి
పోషించే విష్ణు దేవుడికి
అవసరమైతే లయం చేసే శివ దేవుడికి
ప్రతిరూపం ఆ కాళ్ళు
నేడు రోడ్డు మీద నడవక తప్పటం లేదు...

పొలాలలో నడిచే కాళ్ళన్నీ ఒక్కటై రోడ్డెక్కా యంటే
దేవుళ్ళు రోడ్డెక్కి నట్లే,
ప్రపంచానికి గొంతు పట్టేసినట్లే...

అన్నం పెడుతున్న చేతులమీద కొట్టొద్దని,
నడతకు నడకకు తేడా లొద్దని చెప్పటానికి
కోపంతో కాళ్ళు నడవటం మొదలుపెట్టాయి,
నిన్నటి దాకా నేల మీద నడిచిన కాళ్ళు
నేడు ఏలికల గుండెల మీద నడుస్తున్నాయి...

పేరు కోసం పదవుల కోసం
నడవటం లేదు ఈ కాళ్ళు
లోకం కోసం నిరంతర కృషి చేస్తున్న
యాగాన్ని అడ్డుకుంటున్న రక్కసి మూకల్ని
దూరంగా తరిమేస్తున్న దివ్య బాణాలు ఈ కాళ్ళు...

# పుస్తకం ఒక సముద్రం

పుస్తకం ఒక తియ్యని సముద్రం-
సముద్రాన్ని చేతిలోకి తీసుకుంటే
విశ్వం లోతులు తెలుస్తాయి,
విశ్వం లోతుల్ని మించిన
నీ లోపలి లోతులు కూడా మెరుస్తాయి...

నవ్వుల లోకాలు పువ్వుల శోకాలు
హిమాలయాల ఎత్తులు, ఏలికల జిత్తులు...
నవ రసాల పేటిక పుస్తకం
దివ్య కిరీటంతో అభిషిక్తం మస్తకం...

మొదటి అట్ట జననం, చివరి అట్ట మరణం-
రెండు అట్టల మధ్య ప్రవహించే జీవన సారం పుస్తకం,
బతకట మంటే పుస్తకాన్ని చదవటం,
పుస్తకాన్ని చదవట మంటే సార్థకంగా జీవించటం...

పుస్తకాన్ని తెరవట మంటే
ఇంట్లో ఉన్నా కోట్ల జనాల్లోకి వెళ్ళటంమే,
కాలు కదలకుండానే కమనీయ ప్రపంచాన్ని చుట్టి రావటమే...

# ఉగాది కోకిల వచ్చింది

ఉగాది కోకిల వచ్చింది,

ఊపిరి సిరిలా, ఓపిక పోసే వరిలా...

మన చుట్టూ కమ్ముకొచ్చి మన బతుకుల పైకి ఎక్కివచ్చిందని,

మన ఆనందాల్ని నములుకు తింటూ

మన ఊపిరి గొంతు మీద కూర్చొని నొక్కుతున్నదని...

ఈ భయంకరమైన చీకటిని కసితీరా తిట్టుకుంటున్నాం...

కత్తులు కటార్లు పట్టుకొని ఎక్కడెక్కడో వెతుకుతున్న వీరుల్లారా!

చీకటి ప్రాణం మీ మనసులలోనే దాగుందని

సత్యం వెల్లడించటానికి వచ్చింది ఉగాది కోకిల...

మీ మనసుల్లోకి చూసుకొని, చీకటిని బయటకు లాగేసుకొని

చీకటిని తన్ని తన్ని చంపాలని చెప్పటానికి వచ్చింది ఉగాది కోయిల...

బాగా దాహం వేసినవాడు నదిలో అమాంతం దూకటం తప్పు,

తీరం మీద జాగ్రత్తగా నిలబడి నీళ్ళు అందిపుచ్చుకోవటమే బతుకు,

ప్రాణ ధార పెంచుకోండని చెప్పటానికి వచ్చింది ఉగాది కోయిల...

దివ్య రసం నింపిన అందమైన సీసా నీ కిస్తే

అందుకున్న చేతిలోంచే జార విడుచుకొంటున్నావు,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kotta+Calendar**

* * *